RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 304 | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తుల లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల :రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,


## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

**సునామీ హెచ్చరికలు జారీ చేసిన అధికారులు**

**తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చన్న జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ**

**ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం**

జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది.సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి.



## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**జవీ =వఝుల్స్త్ర =వససఎ ఎఅంఙ్ం ఖుశ్రీవంస్త్రఘుతీఘుఎ ఎవఎజూశ్రీవ భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం**



కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు: రేవంత్ రెడ్డి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం**

**-పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం**

**-14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం**

జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ, "ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి" అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.



## హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉంది: -తుమ్మల నాగేశ్వరరావు

**-హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారన్న తుమ్మల**

**-జరుగుతున్న అవమానాలవల్లే ఆయన స్థితి ఇలా తయారైందని వ్యాఖ్య**

**-బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదని విమర్శ**



2

## జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్**



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శ

ఈరోజు కేసీఆర్ వస్తున్నారనే మేడిగడ్డకు రేవంత్ రెడ్డి వచ్చారని ఆగ్రహం

## రాజస్థాన్ హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో అగ్నిప్రమాదం

**ప్రధాని మోదీ ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందు ఘటన**

**మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది**

**ప్రమాదంలో ప్రాణనష్టంపై అధికారిక ప్రకటన లేదు**

**ప్రారంభోత్సవ కార్యక్రమంపై నెలకొన్న అనిశ్చితి**



2

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
మంగళవారం 21 ఏప్రిల్ 2026

# డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?" అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు.డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. "కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి" అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని ఆయన హితవు పలికారు

# జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి

జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు.ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలినందుకు ఎంతో రాద్ధాంతం చేశారని, మరి దానిని ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. "నేను ఏదో ఆశించి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు" అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, పీడ విరగడ కావాలని, నాయకత్వ మార్పు కావాలని తాను పార్టీ మారానని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అన్నీ చూశానని అన్నారు.

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు: రేవంత్ రెడ్డి

నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటుంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పదవి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు.ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఒక వ్యక్తికి పదవి రాకుంటే ప్రభుత్వం పోవాలా అని మండిపడ్డారు. నేరెళ్లలో ఇసుక లారీలతో తొక్కించినందుకు, వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయాన్ని కూల్చినందుకు, కుటుంబంలో అందరూ ఫామ్ హౌస్ కట్టుకున్నందుకు, పేదలు కట్టుకోవడానికి ఉపయోగపడని బతుకమ్మ చీరలు పంచినందుకు పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలా అని నిలదీశారు."కేసీఆర్, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటాను. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో, నేనే తేల్చుకుందాం" అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పోతున్నామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

# ఆత్మకూరు దివంగత మాజీ సర్పంచ్ ఎంఏకే.జిలాని 16వ వర్ధంతి

**వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసిన వైయస్సార్సీపి నాయకులు మోమిన్ మునీర్ భాష**

పాములపాడు, మండల రిపోర్టర్ .

ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ దివంగత సర్పంచ్ ఎం.ఏ.కే.జిలాని 16వ వర్ధంతిని ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆయన కుమారుడు రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాష ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఎం.ఏ.రషీద్ మరియు ఆత్మకూరు రైతు భరోసా కమిటీ మాజీ చైర్మన్ హాజీ షేక్.బైరాపురం మహబూబ్ బాషా, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.ఇబ్రహీం, 11వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నూర్ అహ్మద్( లాలు ) ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో దివంగత మాజీ సర్పంచ్ మోమిన్ జిలాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎంఏ. రషీద్ మాట్లాడుతూ ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీకి 56 సంవత్సరాలు ఏకధాటిగా సర్పంచ్ గా మోమిన్ హుస్సేన్ సాహెబ్ మరణాంతరం ఆయన కుమారుడు ఎం.ఏ.కే. జిలాని సర్పంచ్ గా కొనసాగడం చాలా గర్వకారణమని, అది ఆ కుటుంబానికే దక్కిందన్నారు. ఆయన జ్ఞాపకం చేసుకొని నివాళు లర్పించడం సంతోషముగా ఉందన్నారు. ఈ సందర్భంగా మోమిన్ మునీర్ భాష కుమారుడు మాట్లాడుతూ గడచిన 60 సంవత్సరాలుగా ఆత్మకూరు పట్టణ ప్రజలు మాపైన చూపిస్తున్న ఆదరణ మర్చిపోలేనిదని, వారు చూపిస్తున్న ఆదరణ పట్ల ఆత్మకూరు ప్రజల రుణం మేము ఎప్పటికీ తీర్చుకోలేమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మా కుటుంబంపైన ఇదే ఆదరణ చూపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. అనంతరం ఆయన కుమారుడు రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాషా ఆధ్వర్యంలో ఎస్ఆర్బిసి కాలనీలో గల మానవతా నిలయం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముసలమడుగు నబీసా, మోమిన్ హుస్సేన్, టైగర్ బాబు, బైరాపురం అక్బరుద్దీన్, మారుసా ముర్తుజా, ముల్లాని ఇబ్రహీం,తలముడిపి గౌసు, నస్యం షఫీ ఉల్లా, పొల్పురి షరీఫ్, కవ్వ ఖాదర్, రాజమద్, ఇబ్రహీం, జహంగీర్, కొండ ఖాదర్, భక్తుడు, ఎస్సీ నాయకుడు సముద్రాల శికామణి, మోమిన్ ఇస్సు, లంబు ఖాజాముద్దీన్, ఖాజా, దుబ్బ లింగమూర్తి లతో పాటు జిలాని అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం:

ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు

## డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



మన్యం పార్వతీపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "డ్రగ్స్ వద్దు బ్రో" 2.0 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి.కార్యక్రమంలో భాగంగా ప్రజల కోసం చలి వేంద్రం ప్రారంభించిన మంత్రి.సాలూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమైన భారీ అవగాహన ర్యాలీయువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదు.. బెట్టింగులకు దూరంగా ఉండాలి.. మద్యం మత్తులో మునగకూడదు.. మంచి అలవాట్లుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపుడ్రగ్స్ అనే సామాజిక సమస్యను నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, ఏఎస్పీ,సీఐ మరియు ఇతర పోలీస్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంమైన పాములపాడులో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి 76వ జన్మదిన వేడుకలు

పాములపాడు, న్యూస్): .మండల కేంద్రంమైన పాములపాడులో తెలుగుదేశం పార్టీ అధినేత, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జి బండ్లమూరి.వేంకటేశ్వర రావు, పాములపాడు సొసైటీ ఛైర్మన్ రాయపాటి గోవిందు, తెలుగుయువత మండల అధ్యక్షుడు షేక్.కరీంబాష, జూటూరు నాయకులు నాయిని మధు, టి ఎన్ టి యుసి మండల అధ్యక్షుడు జడల నాగరాజు లు కార్యకర్తలతో కలిసి కేక్ ను కటింగ్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గురించి, ఆయన చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సతీష్, లేపాక్షి, శివ శంకర్, మనోహర్, నాగశేషులు, శివ, రాయపాటి మల్లికార్జున, బన్నీ, లక్ష్మీ నారాయణ, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.



# మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదు

రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుండా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు."అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అది పూర్తి కాదు" అంటూ అంబటి ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 'మూడు రాజధానుల' ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే, చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమరావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది.సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవు" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది.నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు.భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అంతకుముందు, నేతాజీ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని కోరుతూ మార్చి 12న దాఖలైన మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడం తెలిసిందే. "ఈ అంశంపై ఇంకెన్నిసార్లు కోర్టుకు వస్తారు?" అని అప్పుడు ప్రశ్నించిన ధర్మాసనం, నేతాజీ ఏకైక చట్టబద్ధమైన వారసురాలిగా ఉన్న ఆయన కుమార్తె అనితా బోస్ నేరుగా కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఆమె తెరవెనుక నుంచి పోరాడలేరని కూడా వ్యాఖ్యానించింది.

# హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉంది:

బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు వ్యవస్థలను దోచుకుని రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చారని ఆరోపించారు. హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, అందుకే ఏం చేయాలో దిక్కుతోచక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "హరీశ్ రావు ప్రస్తుతం మానసిక వేదనతో బాధపడుతున్నారు. గతంలో ఆయనకు జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాల వల్లే ఆయన స్థితి ఇలా తయారైంది" అంటూ తుమ్మల వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడం హరీశ్ రావుకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.సీతారామ సాగర్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే హక్కు లేదని తుమ్మల అన్నారు. ఈ ప్రాజెక్టు తన రాజకీయ ఆకాంక్ష అని, దీనిని పూర్తి చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేంద్ర అనుమతులు లేకుండా రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసిందని, కేవలం కమీషన్ల కోసమే లోపభూయిష్టమైన డిజైన్లతో పనులు చేపట్టారని ఆరోపించారు. హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా పూర్తి చేయలేని స్థితిలో బీఆర్ఎస్ పాలన సాగిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వంద కోట్లు వెచ్చించి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించామని, సత్తుపల్లి టన్నెల్ కోసం మరో రూ. 1,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రజలు బుద్ధి చెప్పి అధికారం నుంచి దూరం చేసినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజస్థాన్ హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో అగ్నిప్రమాదం

రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రాలో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు (ఏప్రిల్ 21) మంగళవారం ఈ రిఫైనరీని ప్రారంభించాల్సి ఉండగా, ఒక్కరోజు ముందే ఈ ఘటన జరగడం తీవ్ర కలకలం రేపింది.దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌గా దీనిని నిర్మించారు. హెచ్‌పీసీఎల్, రాజస్థాన్ ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.79,459 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టును చేపట్టారు. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ, గాయాలు గానీ అయినట్లు ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు.రేపు జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరై, జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా ఆయన ఎల్పీజీ ట్యాంకర్లను జెండా ఊపి ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగిస్తారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. కార్యక్రమం కోసం సుమారు 5,000 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన, రిఫైనరీ ప్రారంభోత్సవ కార్యక్రమం యథాతథంగా జరుగుతుందా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ఆస్ట్రేలియా, బ్రిస్బేన్ నగరంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కందుకూరు,
ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలుగు కమ్యూనిటీ సభ్యులు, తెలుగుదేశం అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని, ముఖ్యంగా రాజధాని నిర్మాణం మరియు ప్రజల సంక్షేమంలో మరింత కృషి చేయాలని కోరుకున్నారు. అలాగే ఆయన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ రాష్ట్ర అభివృద్ధికి అందాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో గూడూరు రామకృష్ణ, చలసాని రవి, నాగేష్ బోడేపూడి, గౌతమ్ మంచికలపూడి, మణి మద్దెల, తరుణ్ వరాహ, రవి గడ్డిపాటి,










రాజేష్ కనికాటి, ఉమాదేవి గూడూరు, హారిక కోనేరు, మనోజ్ వేముల, విద్యాధర్ రెడ్డి పుత్తా, గురురాజ్ అనెగొండి తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా జి యేసు రత్నం.

ఆలమూరు, : ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా జి యేసు రత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ క్యాబినెట్ నాయకులు ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన డా. యు సుందర విజయం మందిరములో కొత్తపేట రీజియన్ చైర్మన్ ఎం జాన్ బాబు ఆధ్వర్యంలో మండల గౌరవ అధ్యక్షులు కె ఎలీషా రాజ్ పర్యవేక్షణలో ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని వై. చినబాబు ప్రార్థనతో ప్రారంభించగా ముఖ్య వర్తమానికులుగా జిల్లా జనరల్ సెక్రెటరీ డా. సిహెచ్ ధనరాజ్ సేవకులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన కార్యవర్గ మండల అధ్యక్షునిగా జి యేసు రత్నం, సెక్రటరీగా ఆర్ జీవన్ జాయ్, జాయింట్ సెక్రటరీగా ఎల్ వి ప్రసాద్, ట్రెజరరీగా వి శ్యామ్ మహిమ కుమార్, ఉపాధ్యక్షులుగా అహరోన్ పిన్నితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం క్యాబినెట్ నాయకులు బిషప్ యుసుందర్ విజయం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వారిని క్యాబినెట్ జిల్లా రీజియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే గత కార్యవర్గాన్ని, నూతనంగా ఎన్నికై కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ నాయకులు జిల్లా అడ్వైజర్స్, మండల గౌరవ ముఖ్య సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు: జిల్లా కలెక్టర్ రాజాబాబు



జిల్లాలో పని చేస్తున్న అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి.రాజాబాబు చెప్పారు. కలెక్టరేట్లో సోమవారం ఆయన అధ్యక్షతన రెండవ విడత జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం జరిగింది. అక్రిడేషన్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 84 లోని నిబంధనలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ.రమేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన 198 మంది పాత్రికేయులకు రెండో విడతలో అక్రిడేషన్లు మంజూరు చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పాత్రికేయులు ఎన్.వి.రమణ, ఎం.వెంకట రమణ, మేకపాటి మాల్యాద్రి, ఎ.సుబ్బారావు, సి.ఆనంద్ బాబు, బి.వెంకట్రావు, సిహెచ్.సుధాకర్, సి. మల్లికార్జున, కె.శ్రీనివాసులు, బి.రవికృష్ణ ప్రసాద్, డి.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ దుర్గ భవాని, హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్, ఆర్.టి.సి. డిఎం శ్రీనివాస రావు, డివిజనల్ పి.ఆర్.వో. దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు







## పోగొట్టుకున్న వారికి బ్రాస్లెట్ అందజేసిన ఎస్ఐ శివ నాగరాజు

కందుకూరు, తి: కందుకూరు పట్టణంలో ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద పెద్ద బజారుకు చెందిన ఆర్య వైశ్యుడు చేగుబాలాజీ వారి కుమారుడు తిరుమల నరసింహ కు ఆలయ ప్రాంగణంలో ఒక బంగారు బ్రాస్లెట్ దొరికింది. వారు ఎంతో నిజాయితీగా దానిని కందుకూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివ నాగరాజుకు అప్పగించారు. సదరు మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితుడు సాయి సోమవారం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై చేతుల మీదుగా తన బ్రాస్లెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ విలువ గలిగిన వస్తువులు ధరించినప్పుడు అవి జాగ్రత్తగా ఉండేటట్లు చూసుకోవలసిన బాధ్యత మన మీద ఎంతైనా ఉందని అన్నారు. చేగు బాలాజీ వారి కుమారుడికి, పట్టణ ఎస్ఐ శివ నాగరాజుకి సాయి ధన్యవాదాలు తెలిపారు.

# కందుకూరు ప్రగతికి సంపూర్ణ సహకారం - నుడా చైర్మన్ కోటంరెడ్డి

**ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధ్యాస అంతా అభివృద్ధిపైనే**

**- కందుకూరులో ఇంత మార్పును ఊహించలేదు**

**ఎన్టీఆర్ సర్కిల్ - అంకమ్మగుడి మధ్య రోడ్డు అభివృద్ధికి 10 కోట్లు కేటాయిస్తామని హామీ**

**4.27 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన కోటంరెడ్డి, ఇంటూరి**

**122 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు - ఎమ్మెల్యే ఇంటూరి**

**చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్**












కందుకూరు,
కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21.5 కోట్ల రూపాయల పనులకు నిధులు మంజూరు చేశామని, ఇకపై అధికంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. 4.27 కోట్ల రూపాయల నుడా నిధులతో నిర్మించబోతున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిపి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్, కోవూరు రోడ్డు సాయి నగర్ ఏడవలైను, సింగరాయకొండ రోడ్ లో అంకమ్మ తల్లి పెట్రోల్ బంకు వద్ద నేతలు శిలాఫలకాలను ఆవిష్కరించారు. చివరిగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మీడియాతో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ 22 నెలల కాలంలో కందుకూరులో ఊహించని అభివృద్ధిని ఈరోజు ప్రత్యక్షంగా చూశానన్నారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్ చూస్తుంటే హైదరాబాదులో ఉన్నామా అనే విధంగా అనుభూతి కలిగిందన్నారు. యువకుడైన ఇంటూరి నాగేశ్వరరావు, పట్టుదలతో నిధులు సాధిస్తూ పట్టణ రూపురేఖలను మార్చారని మెచ్చుకున్నారు. పట్టణ



ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర భవిష్యత్తు మారబోతోందని శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరిక మేరకు, పట్టణంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంకమ్మ తల్లి గుడి వరకు వెళ్లే పాత బైపాస్ రోడ్డు వెడల్పు, అభివృద్ధికి త్వరలో 10 కోట్లు కేటాయిస్తామని కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హామీ ఇచ్చారు. మొత్తంగా ఇంటూరి నాగేశ్వరరావు సూపర్ గా పనిచేస్తున్నారని, కందుకూరు నియోజకవర్గం అతిత్వరలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందటం ఖాయమని శ్రీనివాసులు రెడ్డి ప్రశంసించారు.

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రెండు కోట్ల రూపాయల నుడా నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. తాజాగా సిసి రోడ్ల నిర్మాణానికి 10 కోట్లు మంజూరు కాగా టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే ఎంఐజి లేఅవుట్ అభివృద్ధికి 9.5 కోట్లు కేటాయించినందుకు కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలిపారు. ఒకవైపు నుడా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మున్సిపాలిటీలో తాను ఎమ్మెల్యేగా గెలిచాక, మొత్తం 122 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు నాగేశ్వరరావు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

తర్వాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నేతలు భారీ కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ నేతలు కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీను, చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ మున్నా, రాయపాటి శ్రీనివాసరావు, సవిడిబోయిన వెంకటకృష్ణ, వడ్డేళ్ళ రవిచంద్ర, గడ్డం మాలకొండయ్య, గుళ్లా సుధాకర్, కల్లూరి శైలజ, అహ్మద్ బాషా, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
మంగళవారం 21 ఏప్రిల్ 2026

# వరల్డ్ లివర్ డే సందర్భంగా ఫ్యాటీ లివర్‌పై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 20: ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా ఐడియా క్లినిక్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్యపై నగరంలోని ఓ హోటల్లో అవగాహన సదస్సు ను నిర్వహించిన్నట్లు ఐడియా క్లినిక్స్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ కలవలపల్లి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు ను ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గతంలో మద్యం వల్ల వచ్చే వ్యాధిగా భావించిన ఫ్యాటీ లివర్ ఇప్పుడు ప్రధానంగా డయాబెటిస్, ఒబేసిటీ వల్ల వస్తోందని తెలిపారు. ఈ ఈ వ్యాధి పట్ల డయాబెటిస్, ఒబేసిటీ పేషెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారని పేర్కొన్నారు. ఫ్యాటీ లివర్ నిర్లక్ష్యం చేస్తే అది సిరోసిస్, చివరికి లివర్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుందని అలాంటి సందర్భంలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ మాత్రమే




పరిష్కారమని డా. శరత్ పుట్టా (హెపటాలజిస్ట్) తెలిపారని అయన చెప్పారు. ఫ్యాటీ లివర్ అనేది శరీరంలోని మెటబాలిక్ సమస్యలకు సంకేతమని డా. కిరణ్ పెద్ది (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్) అన్నారని అయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. పి. వి. రావు (ఎండోక్రైనాలజిస్ట్) పాథాలజిస్ట్ డా. రంజని చక్రవర్తి, డా. వృందా అగర్వాల్, కార్డియాలజిస్ట్ డా. రామకృష్ణ జానపాటి, నెఫ్రాలజిస్ట్ డా. సంతోష్ హెడావ్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ విద్యా సంస్థల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## ౹99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తనిఖీలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:–రంగారెడ్డి జిల్లా, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో సంక్షేమ విద్యా సంస్థల్లో పారిశుధ్యం, ఆహార నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ చిల్కూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు.

అలాగే ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జె. రామారావు హయత్‌నగర్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినుల నివాస పరిస్థితులు, ఆహార ఏర్పాట్లు, పరిశుభ్రతను తనిఖీ చేశారు.

ఇక 'సంక్షేమ విద్యా సంస్థలలో వంటగది పారిశుధ్య డ్రైవ్' కార్యక్రమం మొదటి రోజు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రతి హాస్టల్‌కు నియమించిన ప్రత్యేక అధికారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హాస్టల్‌లు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన చర్యలు ఇలా ఉన్నాయి:

వంటగదులు, భోజనశాలలు, హాస్టల్ ప్రాంగణాలను సమగ్రంగా పరిశీలించడం, పాత్రలు నిల్వ ప్రదేశాలను శుభ్రపరచడం, ఆహార నాణ్యత మరియు నిల్వ విధానాలను ధృవీకరించడం వంటి అంశాలను సమీక్షించారు. అదనంగా సిబ్బంది విద్యార్థులకు పరిశుభ్రత, సురక్షిత వంటపై అవగాహన కల్పించారు. సురక్షిత తాగునీరు అందుబాటులో ఉందా, మురుగునీటి పారుదల సక్రమంగా జరుగుతోందా అనే అంశాలను కూడా పరిశీలించారు.

ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమ విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం,



ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు.



# ఇబ్రహీంపట్నం డిపో ముందు నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:–

ఇబ్రహీంపట్నం, ఆర్టీసీ కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఇబ్రహీంపట్నం బస్ డిపో ముందు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న అణిచివేత ధోరణిని టీఎస్ఆర్టీసీ వర్కర్స్ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడు చెరుకూరి నరసింహ, కార్యదర్శి పల్నాటి జంగయ్య మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకుని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించడంతో పాటు, కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విలీన ప్రక్రియను పూర్తి చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క వేతన సవరణ మాత్రమే అమలు చేయడం తప్ప ఇతర సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెల్ఫేర్ కమిటీల స్థానంలో కుల సంఘాలను ప్రోత్సహించడం సరికాదని, కార్మిక సంఘాలపై ఆంక్షలను మాత్రం ఎత్తివేయకపోవడం బాధాకరమని అన్నారు. అన్ని అంశాల్లో గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తున్నారని విమర్శించారు. కార్మిక సమస్యలపై ప్రజలు, ప్రజాసంఘాల మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఏప్రిల్ 20న అన్ని డిపోల ముందు "డిమాండ్స్ డే"గా నిర్వహించి బ్యాడ్జీలు ధరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలోని ఆరు సంఘాల జేఏసీ ఏప్రిల్ 22 నుంచి సమ్మెకు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో, అన్ని సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్లే విధంగా కార్యాచరణ లేకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. సమ్మెకు ముందు అన్ని సంఘాలతో సంప్రదింపులు జరిపి ఐక్యత సాధించి ఉంటే ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురాగలిగేవారని పేర్కొన్నారు. అయినప్పటికీ, జేఏసీ పిలుపుకు ఎస్‌డబ్ల్యూఎఫ్ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సమ్మె సన్నాహకంగా డిపోలో కరపత్రాలు పంచడం, డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో ప్రచార కార్యదర్శి వై. రాజు, కోశాధికారి ఎస్. దిలీప్ తదితరులు, కార్మికులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలి

## -టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు ౧ ఏప్రిల్ 20: స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త మరియు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న జననేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ – రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని టిడిపి – కార్యాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రపంచ దేశాలతో – నిరంతరం చర్చిస్తూ విదేశీ పెట్టుబడులను మన రాష్ట్రానికి రప్పిస్తూ సోలార్ ఫ్యాక్టరీలు స్టీల్ ప్లాంట్లో రోడ్లు మరియు ఐటీ రంగంలో అనేక మార్పులు తెస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో అభివృద్ధి చెందించేందుకు కృషి చేస్తున్న గొప్ప నేత చంద్రబాబు నాయుడు అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర నిధులు తెప్పించి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చెందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. అలాంటి మహనీయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు గొప్ప గొప్ప



ప్రణాళికలు రచిస్తూ అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి టిడిపి నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 48 ఫిర్యాదులు, తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:–

రంగారెడ్డి జిల్లా, సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వినిపిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు. అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 8 కాగా, ఇతర శాఖలకు చెందినవి 40గా ఉండి, మొత్తం 48 దరఖాస్తులు నమోదయ్యాయి.



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకుండా ఉండకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో నేడు ఆందోళన

## - మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ పిలుపు

కడప ఏప్రిల్ 19


రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు నెల దాటి రెండో నెల గడుస్తున్న వేతనాలు అందకపోవడంతో పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ,నేడు జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఆఫీసుల వద్ద ఆందోళన నిర్వహించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయభాస్కర్ ,జిల్లా కోశాధికారి ఎస్ గోపీలు, ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లింపు చేయడంలో ఆలసత్వం జరుగుతుందని తెలిపారు. అదే తరుణంలో రాష్ట్ర అధికారులు 15,న లేదా 16వ తేదీలోపు వేతనాలు వేస్తామని చెప్పి కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. ప్రతినెలా ఈఎంఐ లు కట్టాల్సినటువంటి అవసరం ఉన్నదని తెలిపారు .ఈ తరుణంలో మున్సిపల్ అధికారులు, ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ లో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఇవ్వని కారణంగా నేడు జిల్లా వ్యాప్తంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, కడప కార్పొరేషన్, కమలాపురం, ఎర్రగుంట్ల, పులివెందల ,రాజంపేట, అన్ని ప్రాంతాలలో ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.



# నార్వే ప్రతినిధులతో రేవంత్ రెడ్డి కీలక భేటీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:–

హైదరాబాద్, ఏప్రిల్ 20: భారత్‌లో నార్వే రాయబారి మే–ఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణనార్వే మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే రంగాల్లో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి వంటి అంశాలపై పరస్పర సహకారం పెంపొందించుకోవాలని ఈ సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం చేపడుతున్న పారిశ్రామిక విధానాలు గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ రీజియనల్ పాస్‌పోర్ట్ అధికారిణి స్నేహజ జొన్నలగడ్డతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు





# గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించండి.

## -ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని స్థానిక ఎండిఓ కార్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు కు వినతిపత్రం అందజేశారు అనంతరం మండల అధ్యక్షుడు పాలాజి శేఖర్ మరియు కార్యదర్శి గుర్రం డేవిడ్ రాజ్ లు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు కు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేసి ప్రతి కుటుంబం కు కరువు పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పని దినాలు 200 రోజులు తగ్గకుండా కల్పించాలి. పని ప్రదేశాల్లో ఎండ వేడి తీవ్రతకు తగ్గట్టు మజ్జిగ, చల్ల నీళ్లు ఏర్పాటుచేయాలి. ఉపాధి హామీ పనికి వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతున్నాము వారానికి ఒకసారి ఉపాధి హామీ బడ్జెట్ విడుదల చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి నోవా, ఉపాధ్యక్షులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం, ఐక్యతతో ధర్మ పరిరక్షణకు పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
రంగారెడ్డి జిల్లా: వీరపట్నం నగర్, ఆదివారం రాత్రి భగత్ సింగ్ బస్తీ మహంకాళి ఆలయం వద్ద హిందూ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భగత్ సింగ్ నగర్ హిందూ సమ్మేళనం కమిటీ ఆధ్వర్యంలో, కమిటీ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్ చాలీసా పారాయణకర్త, అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘానికి చెందిన ప్రవీణ్ పవన్ దాస్ హాజరయ్యారు. వక్తలుగా భాగ్యనగర్ విభాగ్ కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ చవ్వా మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సంధ్య పాల్గొన్నారు.
మొదట శ్రీ లక్ష్మీ పూజ నిర్వహించి, అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పవన్ దాస్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో సనాతన ధర్మంపై అనేక సవాళ్లు ఉన్నాయని, వాటిని ఎదుర్కోవడానికి హిందువుల ఐక్యత అత్యవసరమని పేర్కొన్నారు. సనాతన ధర్మం నిత్యనూతనమైనదిగా, ప్రతి జీవిలో దైవత్వాన్ని గుర్తించే జీవన విధానమని వివరించారు.
చవ్వా మహేష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను



కాపాడటం కోసం తల్లిదండ్రులు పిల్లలకు చిన్ననాటి నుంచే సంస్కారాలు, ధర్మ విలువలు నేర్పించాలని సూచించారు. "తల్లి వడే మొదటి బడి" అన్న భావనను గుర్తు చేస్తూ కుటుంబ ప్రాధాన్యతను వివరించారు.
వైదేహి కౌసల్యము కమిటీ సభ్యురాలు, వ్యాకరణాచార్య డాక్టర్ విద్యా శ్రీ మాట్లాడుతూ హిందూ సమ్మేళనాల ప్రధాన ఉద్దేశ్యం భారతీయ విలువలను రక్షించడం అని తెలిపారు. సంపద కంటే కుటుంబ బలం ముఖ్యమని, సమాజంలో సమరసతతో జీవించడం అవసరమని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణలో భాగంగా సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు వంటి అంశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.
ఈ సందర్భంగా కూచిపూడి అశ్విని బృందం, భరతనాట్యం శ్రీమంజరి బృందం, కొరియోగ్రాఫర్ సత్య బృందం ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులు, గురువులను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఆముదల సందీప్, ఉపాధ్యక్షులు జిలమోని మహేందర్, సురమోని సత్యనారాయణ, హనుమంతు సుదర్శన్, బోల్ల మహేందర్, కార్యదర్శులు బోల్ల గణేష్, గుంటి మనోజ్, కోశాధికారి మాదాసు శ్రీరాములు, సభ్యులు మాదాసు శ్రీకాంత్, జోర్రిగల అశోక్, జెనిగె శ్రీనివాస్, కాలే రాజు, జోర్రిగల యాదగిరి, స్థానిక కౌన్సిలర్ మంద జయ మహేష్, శెట్టి శివకుమార్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచి రెడ్డి కిషన్ రెడ్డి సూచనలు

**-45, 55 డిగ్రీల తీవ్ర ఉష్ణోగ్రతలు అవకాశం, జాగ్రత్తలు పాటించాలి**

**మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
ఇబ్రహీంపట్నం: ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తున్నట్లు హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధితో తెలిపారు. ఏప్రిల్ 19 నుండి 30వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల నుంచి 55 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ పనులను ఉదయం 9 గంటల లోపు లేదా సాయంత్రం 5 గంటల తర్వాత నిర్వహించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్రమైన ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మూగజీవాలు, పక్షులు కూడా ఈ ఎండలను తట్టుకోవడం కష్టమని గుర్తు చేస్తూ, ప్రతి ఇంటి ముందు లేదా ఇంటి పైభాగంలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎండల ప్రభావంతో ఎవరికైనా అస్వస్థత, డీహైడ్రేషన్, తలనొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అవసరమైనంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, నేరుగా ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటించి, సురక్షితంగా ఉండాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కోరారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: నరాల వెంకటేష్

**-ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
ఇబ్రహీంపట్నం: సోషల్ మీడియా వేదికగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐహెచ్ఆర్సిఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటేష్ పోలీసులను కోరారు. ఈ మేరకు ఆయన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, సోషల్ మీడియాలో తనపై అవినీతి ఆరోపణలు చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ చర్యల వల్ల తాను మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పోస్టులు పెట్టి తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
నరాల వెంకటేష్ మాట్లాడుతూ, తాను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఐహెచ్ఆర్సిఐ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఏడాది నుంచి పనిచేస్తున్నానని చెప్పారు. అయితే నరాల మురళీకృష్ణ, నరాల శివకృష్ణ, నరాల హరికృష్ణ అనే ముగ్గురు అన్నదమ్ములు కలిసి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తన ఐడీ కార్డు నకిలీదని, తాను అవినీతికి పాల్పడ్డానని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.
సుశీల ఆస్తి వివాదంలో తాను మద్దతుగా ఉన్నందుకు, గతంలో జరిగిన వివాదాన్ని మళ్లీ ప్రస్తావిస్తూ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాల క్రితం జరిగిన విషయాలను ప్రస్తావిస్తూ, ఐహెచ్ఆర్సిఐ పేరును ఉపయోగించి తాను తప్పులు చేశానని



ఆరోపించడం పూర్తిగా అవాస్తవమని తెలిపారు.
తాను ప్రభుత్వ అనుమతి పొందిన ఎన్జీవో సంస్థలలో సేవలందిస్తున్నానని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించగలిగితే చట్టపరమైన చర్యలకు సిద్ధమని, లేకపోతే తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కోటి రూపాయల పరువు నష్టం దావా వేసి చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు

# ఘనంగా యోద్ధా గోజుర్యూ స్పోర్ట్స్ కరాటే డో ఆర్గనైజేషన్ బెల్ట్ టెస్ట్, అవార్డుల ప్రధానోత్సవం






ఎల్బీనగర్ 20 ఏప్రిల్ హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి
శ్రీవిద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని గడించగలరని ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మాధవ నగర్ కమ్యూనిటీ హాల్ వేదికగా 'యోద్ధా గోజుర్యూ స్పోర్ట్స్ కరాటే డో ఆర్గనైజేషన్ ఇండియా' ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ మరియు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు బి. గోపాల్ ముదిరాజ్, ట్రెజరర్ ఎస్. విజయసేన రెడ్డి, జాయింట్ సెక్రటరీలు నరసింహా రెడ్డి, కె. రాజేష్ యాదవ్, కార్యవర్గ సభ్యుడు బి. విక్రమ్ రాజు, యోద్ధా గోజుర్యూ స్పోర్ట్స్ కరాటే డో ఆర్గనైజేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ జి. విఠల్, జనరల్ సెక్రటరీ ఎం. రఘు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాధేశ్యామ్ తివారీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కరాటే విన్యాసాలతో అతిథులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల దృష్ట్యా ప్రతి విద్యార్థికి, ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం అనివార్యమని స్పష్టం చేశారు. కరాటే అనేది కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి మరియు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, క్రీడల్లో రాణించే వారికి భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా కూడా మంచి అవకాశాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఇంతటి గొప్ప విద్యను విద్యార్థులకు అందిస్తూ, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న యోద్ధా గోజుర్యూ స్పోర్ట్స్ కరాటే డో ఆర్గనైజేషన్ కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా కలర్ బెల్టులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. బెల్టులు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ పిల్లలకు ఇటువంటి శిక్షణ ఇప్పించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శిక్షకులు ఎ. సతీష్, బి. శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, పలువురు కరాటే శిక్షకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఇబ్రహీంపట్నంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, డ్రెస్ కోడ్ పంపిణీ

**-ఆటో యూనియన్ అధ్యక్షుడు మడుపు వేణుగోపాలరావు**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: పట్టణంలోని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ప్రయాణికుల భద్రతను ముఖ్యంగా పరిగణించాలని ఆటో డ్రైవర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు మడుపు వేణుగోపాలరావు పేర్కొన్నారు. గురునానక్ రూట్‌కు చెందిన ఆటో డ్రైవర్లకు సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ తరఫున డ్రెస్ కోడ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఆటో డ్రైవర్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం



డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని, అందువల్ల ప్రతి డ్రైవర్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
గురునానక్ యూనియన్ పరిధిలోని సుమారు 40 మంది ఆటో డ్రైవర్లకు ఈ సందర్భంగా కాకి రంగు యూనిఫాంలను పంపిణీ చేశారు. డ్రైవర్లు తమ వాహనాల్లో ప్రయాణించే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూసి, వినయంతో వ్యవహరించాలని వేణుగోపాలరావు సూచించారు. ప్రయాణికుల వెనుక కుటుంబాలు ఉంటాయని గుర్తుంచుకొని బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే, ప్రతి ఆటో డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ వంటి అవసరమైన పత్రాలు సమయానికి నవీకరించుకోవాలని కోరారు. ఈ సేవలపై ప్రభుత్వము వసూలు చేస్తున్న రుసుములు తగ్గించాలని, లేదా ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత మహిళా బస్సు సేవల అమలుతో ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వం హామీ ఇచ్చిన 12 వేల రూపాయల సాయం వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతి ఆటో కార్మికుడికి ఉచిత బీమా కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి త్వరలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి లైసెన్సులు అందించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకి సత్యకుమార్, మడుపు రంజిత్ కుమార్, వెంకటేష్, ప్రభుదాస్, ప్రవీణ్, లడ్డు, మాదాసు రవి, రమేష్, శ్రీధర్, సురేష్, శ్రీకాంత్, కృష్ణ, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు



# కవిత నూతన రాజకీయ ప్రస్థానం విజయవంతం కావాలని శివగంగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
మహేశ్వరం: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ విజయవంతం కావాలని కోరుతూ మహేశ్వరం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
తెలంగాణ జాగృతి యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్ ఆధ్వర్యంలో స్థానిక శివగంగా దేవాలయంలో జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల వరలక్ష్మి, కోల శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ తాండ్ర శ్రీనివాస్ కలిసి రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కవిత పేర గోత్రనామాలతో నమక చమకాలతో పంచామృత అభిషేకం, బిల్వార్చనలు నిర్వహించారు. రాబోయే రాజకీయ మార్పు తెలంగాణ ప్రజల జీవితాల్లో అభివృద్ధి, శ్రేయస్సు తీసుకురావాలని నేతలు ప్రార్థించారు.
పూజా కార్యక్రమం అనంతరం నేతలు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వం మరియు ప్రజల ఆకాంక్షల కోసం కవిత కొత్త రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 25న మేడ్చల్‌లో జరిగే ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు అవుతుందని, ప్రజల ఆశీస్సులు ఆమెకు ఉన్నాయని పేర్కొన్నారు.



# మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణపై ముఖ్యమంత్రి పరిశీలన

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-**
జయశంకర్ భూపాలపల్లి, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పునరుద్ధరించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆనకట్ట ప్రాంతానికి చేరుకుని పునరుద్ధరణకు సంబంధించి జరుగుతున్న భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలను సమీక్షించారు.


జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు చేపట్టాల్సిన పనులపై జరుగుతున్న పరీక్షలను ముఖ్యమంత్రి ఒక్కొక్కటిగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ అధ్యక్షుడు అనిల్ జైన్ తదితరులు హాజరయ్యారు.

బ్యారేజీ కుంగిన ప్రాంతంలోని పరిస్థితులను నీటి పారుదల శాఖ అధికారులు సమగ్రంగా వివరించారు. పునరుద్ధరణకు చేపడుతున్న వివిధ పరీక్షల విధానాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ముఖ్యంగా పియర్స్ 20, 21, 22 వద్ద బోర్





యంత్రాల ద్వారా నిర్వహిస్తున్న భూసాంకేతిక, భూభౌతిక, నేల అంతర్గత తరంగాల గుర్తింపు పరీక్షలు, నమూనాల సేకరణ ప్రక్రియలను పరిశీలించారు. మొత్తం 520 బోర్ యంత్రాల ద్వారా సేకరించే నమూనాలను కేంద్ర జల మరియు పరిశోధన కేంద్రానికి పంపించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల అనంతరం బ్యారేజీ నష్టం స్థాయిపై పూర్తి అవగాహన రానుంది. డ్రోన్ ఆధారిత నేల అంతర్గత పరిశీలన పరీక్ష ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు నేల స్వభావాన్ని అంచనా వేయగలమని అధికారులు వివరించారు. అలాగే సీలెంట్ పైల్స్‌కు సంబంధించి సమాంతర భూకంప తరంగ పరీక్ష విధానాన్ని కూడా వివరించారు. పరిశీలన అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఉన్న లోపాలను సరిచేసి పునరుద్ధరించేందుకు స్పష్టమైన కార్యాచరణ అవసరమని తెలిపారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవడం ద్వారా పునరుద్ధరణలో సగం విజయాన్ని సాధించినట్టేనని పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పరీక్షల ద్వారా పూర్తి నివేదికలు వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలని, నమూనాల ఫలితాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశలో వారి అనుమతితోనే ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ సమక్షంలో భారీ చేరికలు, బీఆర్ఎస్‌లోకి టి. జీవన్ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-
జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ వేదికగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రివర్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ గులాబీ కండువా కప్పి జీవన్ రెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జీవన్ రెడ్డితో పాటు జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, ఆయన అనుచరులు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరడం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒకేసారి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూర్చే అంశంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.
ఈ సందర్భంగా సభలో మాట్లాడిన నాయకులు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే నాయకత్వం బీఆర్ఎస్‌లో ఉందని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జగిత్యాల ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడే దిశగా ఈ చేరికలు కీలక మలుపుగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎండ తీవ్రతపై అప్రమత్తం, ముందస్తు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

**హైదరాబాద్ స్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 20:-**
రంగారెడ్డి జిల్లా, జిల్లాలో పెరుగుతున్న వేసవి ఎండ తీవ్రత (హీట్‌వేవ్) నేపథ్యంలో సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండల ప్రభావం అధికంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని, బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.
పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. హీట్‌వేవ్ కారణంగా అలసట, తలనొప్పి, వాంతులు, అధిక చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.
కూలీలు, కార్మికులు ఉదయం సాయంత్రం వేళల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, వరి కొనుగోలు కేంద్రాల్లో షెడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేయాలని,



ప్రైవేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల అవకాశాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, వీఆర్వో సంగీతతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ కోసం బెత్తంతో కొట్టడం నేరం కాదు:

## -కేరళ హైకోర్టు కీలక తీర్పు


పాఠశాలల్లో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టేందుకు ఉపాధ్యాయులు చేసే ప్రయత్నాలను నేరంగా పరిగణించలేమని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది.
క్రమశిక్షణలో భాగంగా విద్యార్థిని బెత్తంతో కొట్టిన ఉపాధ్యాయుడిపై నమోదైన క్రిమినల్ కేసును కోర్టు కొట్టివేసింది (ఝఖుంప్ర). ఈ మేరకు జస్టిస్ సి. ప్రదీప్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తిరువనంతపురంలోని ఒక పాఠశాలలో విద్యార్థి సరిగ్గా ప్రవర్తించలేదని, ఉపాధ్యాయుడు స్టాఫ్ రూమ్‌లో బెత్తంతో కొట్టాడన్న ఆరోపణపై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు ఉపాధ్యాయుడిపై భారతీయ న్యాయ సంహిత (దీచీ) మరియు జువైనల్ జస్టిస్ (జీజీ) యాక్ట్ కింద తీవ్రమైన సెక్షన్లు నమోదు చేశారు.
దీనిని సవాలు చేస్తూ ఉపాధ్యాయుడు హైకోర్టును ఆశ్రయించారు.
కేసును విచారించిన కోర్టు ఉపాధ్యాయుడు ఉపయోగించిన ' బెత్తం' (ఝఅవ) చట్టప్రకారం ప్రమాదకరమైన ఆయుధం కాదని పేర్కొంది.
విద్యార్థికి సంబంధించిన మెడికల్ రిపోర్టులను పరిశీలించగా, ఒంటిపై ఎటువంటి తీవ్రమైన గాయాలు లేవని తేలింది. అలాగే ఘటన జరిగిన చాలా రోజుల తర్వాత ఆసుపత్రికి వెళ్లడాన్ని కోర్టు తప్పుబట్టింది. ఉపాధ్యాయుడు విద్యార్థిని క్రూరంగా వేధించాలనే ఉద్దేశంతో కాకుండా, కేవలం క్రమశిక్షణ కోసమే శిక్షించారని, ఇందులో ఎటువంటి 'మెన్స్ రియా' (నేరపూరిత ఆలోచన) లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. "ఉపాధ్యాయులకు విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు పరిమిత అధికారం ఉంటుంది. ఆ చర్యలు సదుద్దేశంతో (దీశీఖు టఱఅవ), కోపం లేదా క్రూరత్వం లేకుండా చేసినప్పుడు అవి నేరం కిందకు రావు," అని కోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి కేసులను కొనసాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని చెబుతూ ఉపాధ్యాయుడిపై ఉన్న అన్ని చట్టపరమైన చర్యలను కోర్టు రద్దు చేసింది..




# నాగోల్ బండ్లగూడలో..స్కిన్ హీల్ మలీ స్పెషాలిటీ క్లీనిక్ ఘనంగా ప్రారంభోత్సవం..

**-డాక్టర్ శ్రీను చంద్రాస్ ఎండి గోల్డ్ మెడలిస్ట్‌డాక్టర్ సత్యనారాయణ రావెళ్ల సారథ్యంలో..**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిని నాగోల్
వైద్య వృత్తిలో నైపుణ్యత పొంది ప్రజా సేవ చేయాలన్న అంకితభావంతో రంగారెడ్డి జిల్లా నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీను చంద్రస్ సారథ్యంలో "" స్కిన్ హిల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ "సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు డాక్టర్ శ్రీను చంద్రాస్ మాట్లాడుతూ చర్మం,జుట్టు సమస్యల కోసం సాధారణ చికిత్సలలో అన్ని సకల సౌకర్యాలతో మన స్కిన్ క్లినిక్ అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మనకు లేజర్ యాంటీ మేజిక్ విధానాలు, బొల్లి, మంగు మచ్చల నివారణ, ట్రీట్మెంట్స్ చక్కటి హెయిర్ పి ఆర్ పి జి ఎఫ్ జి ట్రాన్స్ఫర్ లేషన్ చేయడం జరుగుతుందని,ఈ చక్కటి సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నూతన టెక్నాలజీతో రూపొందుకున్న క్లినిక్ ప్రతి ఒక్కరు సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెరాక్సైడ్,మొటిమలు,పి ఆర్ పి థెరపీ జుట్టు పెరుగుదల వంటివి, చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి, యాంటీబయాటిక్స్, లేజర్ థెరపీ లేదా ప్రిస్క్రిప్షన్ క్రీమ్‌లను వైద్య నిపుణుల సలహా మేరకు ఉపయోగించుకోవచ్చు అని తెలియజేశారు.
ముఖ్యమైన చర్మ సౌందర్యం జుట్టు, చర్మంపై ఎరుపు రంగును తగ్గించటానికి అన్ని రకాల ట్రీట్మెంట్ మా వద్ద ఉన్నాయని వారన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, రావుల డాక్టర్ వెంకటరమణ, రావుల డాక్టర్ మహాలక్ష్మి సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.






# హెచ్ఎండిఏ నిధుల తో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కొలను గూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల 10 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొలను గూడ గ్రామ సర్పంచ్ గోరికేల బీరప్ప. ఉప సర్పంచ్ బండ వేణు, వార్డ్ సభ్యులు, బండ జగన్, ఆధర్ల శ్రీకాంత్,ఆధర్ల సుహాసిని, ఆధర్ల కవిత, ఆధర్ల వెంకటేష్, బండ విజయ శ్రీనివాస్, రాసూరి జ్యోతికరన్, విలేజ్ సెక్రెటరీ శ్రీనివాస్ చారి, గ్రామస్తులు అంజయ్య, గణేష్, మల్లయ్య, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం, కుమార్, శ్రీధర్, వేణు, శేఖర్, శ్రీశైలం,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

